ఆక్సిజన్ తయారీ

1. ఆక్సిజన్ వాయు ధర్మాలను పరిశీలించి దానిని ఓ మూలకంగా నిర్ధారించినవారు?

జ. లేవోయిజర్

2. మన చుట్టూ ఉన్న వాతావరణంలో ఆక్సిజన్ , నత్రజని వాయువుల నిష్పత్తి?

జ. 1 : 4

3. ఆక్సిజన్‌ను అధికంగా కలిగి ఉన్న సంయోగ పదార్థాలు?

జ. HgO, KNO_3, KMnO4, $KClO_3$, $NaNO_3$, H_2O_2

4. ప్రకృతిలో ఎక్కువగా లభించే మూలకం?

జ. ఆక్సిజన్

5. ఆక్సిజన్ నీటిలో, లవణాల్లో, వృక్ష – జంతుకణాల్లో ఏ రూపంలో ఉంటుంది?

జ. సంయోగ రూపం

6. ఇసుకలో ఆక్సిజన్ శాతం?

జ. 56 శాతం

7. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం కరుగుతుంది?

జ. 89 శాతం

8. నీటిలో ఉన్న జీవులకు ఆక్సిజన్ ఎలా అందుతుంది?

జ. ఆక్సిజన్ నీటిలో కరుగుతుంది కాబట్టి నీటి ద్వారా అందుతుంది

9. మెర్క్యూరిక్ ఆక్సైడ్‌ను వియోగం చెందించి ఆక్సిజన్‌ను తయారు చేసింది?

జ. షీలే

10. మెర్క్యూరిక్ ఆక్సైడ్‌ను, పొటాషియం నైట్రేట్‌ను వియోగం చెందించి ఆక్సిజన్‌ను తయారు చేసింది?

జ. ప్రిస్టిలీ

11. లాటిన్ భాషలో ఆక్సిజన్ అంటే?

జ. ఆమ్లాన్ని ఉత్పత్తి చేసేది

12. $KClO_3$ ను వేడిచేసి వియోగం చెందించి ఆక్సిజన్ తయారు చేయడంలో ఉత్ప్రేరకంగా పనిచేసింది?

జ. MNO_2 (మాంగనీస్ డై ఆక్సైడ్)

13. ప్రయోగ శాలలో ఆక్సిజన్‌ను సేకరించడానికి ఉపయోగించే వాయు సంగ్రహణ పాత్ర?

జ. నీటి అధోముఖ: స్థాన భ్రంశం

14. హైడ్రోజన్ నీటిలో?

జ. కరగదు

15. ఆక్సిజన్ బరువు గాలి కంటే?

జ. ఎక్కువ

16. ఆక్సిజన్ లిట్మస్ పరీక్ష?

జ. తటస్థం

17. పొటాషియం డై క్రోమేట్ ద్రావణంలో ముంచిన కాగితాన్ని ఆకుపచ్చగా మార్చే వాయువు?

జ. సల్ఫర్ డై ఆక్సైడ్ (SO_2)

18. ఏ లోహం ఆక్సిజన్‌తో మండి బంగారు రంగు మంటను ఇస్తుంది?

జ. సోడియం

19. సోడియం ఆక్సిజన్‌తో చర్య చెంది ఏర్పరిచే ఆక్సైడ్‌లు?

జ. సోడియం ఆక్సైడ్ (Na_2O), సోడియం పెరాక్సైడ్ (Na_2O_2)

20. తుప్పు రసాయన నామం?

జ. ఐరన్ ఆక్సైడ్ (ఫెర్రిక్ ఆక్సైడ్)

21. లోహాలపై తుప్పు ఏర్పడటానికి కారణం?

జ. గాలిలో ఉన్న ఆక్సిజన్‌తో తేమ సమక్షంలో ఇనుము చర్య చెందటం

22. ఆమ్ల – క్షారాలను గుర్తించడానికి ఉపయోగించే సాధనం?

జ. లిట్మస్ పేపర్

23. నీలి లిట్మస్‌ను ఎర్రగా మార్చే పదార్థం?

జ. ఆమ్లాలు

24. క్షారాలతో లిట్మస్ పేపర్‌లో మార్పు?

జ. ఎర్ర లిట్మస్ నీలి రంగుగా మారుతుంది

25. ఫాస్ఫారికామ్లం సాంకేతికం?

జ. H_3PO_4

26. ఆమ్ల ఆక్సైడ్‌లకు ఉదాహరణ(అలోహ ఆక్సైడ్‌లు)?

జ. సల్ఫర్, పాస్ఫరస్, కార్బన్

27. Mg, Na, Caల ఆక్సైడ్‌లు వేటికి ఉదాహరణ?

జ. క్షార ఆక్సైడ్‌లు

28. గంధకం, ఆక్సిజన్‌తో ఏ రంగులో మండుతుంది?

జ. లేత నీలిరంగు

29. ఏ మూలకం ఆక్సిజన్‌తో ఊదారంగు మంటతో మండి పొగలు ఏర్పరుస్తుంది?

జ. పొటాషియం

30. తటస్థ ఆక్సైడ్‌లకు ఉదాహరణ?

జ. CO (కార్బన్ మోనాక్సైడ్)

31. తటస్థ ఆక్సైడ్‌ల ద్రావణం లిట్మస్‌తో మార్చే రంగులు?

జ. రంగులను మార్చదు.

32. $4Fe + 3O_2 \rightarrow 2\ Fe_2O_3$ చర్యలో ఆక్సీకరణి?

జ. Fe

33. పదార్థాలు ఆక్సిజన్ కోల్పోయి హైడ్రోజన్‌ను పొందడాన్నేమంటారు?

జ. క్షయకరణం

34. $CuO + H_2 \rightarrow Cu + H_2O$ చర్యలో క్షయకరణి?

జ. హైడ్రోజన్

35. పదార్థాలను గాలిలో మండించడాన్ని ఏమంటారు?

జ. భర్జన

36. హైడ్రోజన్, ఆక్సిజన్‌తో చర్య చెంది నీటిని ఏర్పరచే చర్యలో ఆక్సీకరణం చెందింది?

జ. హైడ్రోజన్

37. ఓ రసాయన చర్యలో ఆక్సీకరణ, క్షయకరణ చర్యల్లో మొదట జరిగే చర్య?

జ. రెండూ కలిసి జరుగుతాయి

38. ఐరన్ ఆక్సైడ్ సాంకేతికం?

జ. Fe_3O_4

39. N_2, S, Cl_2, P_4 లు హైడ్రోజన్‌తో చర్యచెంది హైడ్రైడ్‌లుగా క్షయకరణం చెందే చర్యలో క్షయకరణి?

జ. హైడ్రోజన్

40. ఆక్సీ ఎసిటలీన్ ఉష్ణోగ్రత?

జ. 3200 ^oC

41. ఆస్తమా, న్యూమోనియా వంటి శ్వాస సంబంధ రోగులకు శ్వాసకోసం ఇచ్చే వాయువు?

జ. ఆక్సిజన్

42. వాహనాల్లో విడుదలయ్యే CO వంటి విష వాయువులను విషరహిత వాయువులుగా మార్చేవి?

జ. Catalystic Converters

43. నిశ్వాసంలో విడుదలయ్యే వాయువులో ఎక్కువ ఉండేది?

జ. కార్బన్ డై ఆక్సైడ్

44. ఇనుప ఖనిజం నుంచి ఇనుము ఉత్పత్తి చేయడానికి గాలికి బదులు ఆక్సిజన్ ఉపయోగిస్తారెందుకు?

జ. కాలం వృథా కాకుండా ఉత్పత్తి త్వరగా జరగడానికి

45. నారింజ రంగు మిథైల్ ఆరెంజ్ సూచికను ఆమ్లాలు ఏ రంగుకు మారుస్తాయి?

జ. ఎరుపు

46. క్షార సమక్షంలో ఫినాఫ్తలిన్ సూచిక రంగు?

జ. గులాబి రంగు

47. ఆమ్ల సమక్షంలో ఫినాఫ్తలీన్ సూచిక రంగు?

జ. రంగు లేదు

48. ఆమ్లం, క్షారం పరస్పరం చర్య చెంది ఏర్పడే పదార్థాలు?

జ. లవణం, నీరు

49. నీటి అణుభారం?

జ. 18

50. నీటి విద్యుద్విశ్లేషణ ప్రక్రియలో విద్యుద్విశ్లేష్యంగా పనిచేసేది?

జ. ఆమ్లీకృత నీరు

51. నీటిలో ఆక్సీజన్ కరిగే విధానం?

జ. స్వల్పం

52. కొవ్వొత్తిని మండిస్తే వెలువడే వాయువు?

జ. CO_2

53. పొటాషియం పర్మాంగనేట్‌లో పొటాషియం, ఆక్సిజన్ కాక మిగిలిన మూలకం?

జ. మాంగనీస్

54. పచ్చని చెట్లు సూర్యరశ్మి సహాయంతో గ్రహించే వాయువు?

జ. కార్బన్ డై ఆక్సైడ్

55. ఆక్సిజన్ రూపాంతరం?

జ. ఓజోన్

56. క్షార ఆక్సైడ్‌కు ఉదాహరణ?

జ. Na_2O, CaO